# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.29.10.2025.**

## మొంథా తుపాను నేపథ్యంలో నిరంతరం ప్రజల సేవలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు

- **తుఫాను దాటికి విరిగిన చెట్లను తక్షణమే తొలగించేలాగా చర్యలు.**
- **కొండ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలింపు.**
- **ప్రజలు పొంగిన వాగులను దాటకుండా బంధోబస్తు ఏర్పాటు.**
- **డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ మరియు అవసరమైన ప్రదేశాలలో సి.సి.కెమెరాల ఏర్పాటు.**

మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండేందుకు అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి స్వీయ పర్యవేక్షణలో పటిష్టమైన బంధోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు యంత్రాంగం అన్నీ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలను అంధించాలనే మొంథా తుపాను మొదలైనప్పటి నుండి ప్రజలను అప్రమత్తం చేస్తూ కొండ చరియలు విరిగిపడేందుకు అవకాశమున్న కొండ ప్రాంతాలను గుర్తించి అధికారులు ఆయా ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు నచ్చజెప్పి ప్రజలను అక్కడ నుండి సురక్షిత ప్రాంతాలకు/ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్ళేలాగా చర్యలు తీసుకోవడం జరిగింది.

తీవ్రమైన గాలులకు పడిపోయే అవకాశం ఉన్న హెూర్డింగ్ లను తొలగించడం మరియు విరిగిపడిన చెట్లను త్వరితగతిన తొలగించే విధంగా చర్యలు తీసుకుని వాటిని తొలగించి ఆయా ప్రదేశాలలో ట్రాఫిక్ క్లియర్ చేసేవిధంగా చర్యలు చేపట్టినారు.

అదేవిధంగా నగరంలో అక్కడక్కడా పొంగిన వాగుల వద్ద మరియు కాలువల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలు ఎవ్వరూ ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. నదులు, కాలువలు, వాగుల వద్ద డ్రోన్ కెమెరాల ద్వారా పరిస్థితులను పరిశీలించి తక్షణమే తగు చర్యలు తీసుకువడం జరుగుతుంది.

* * *